డిజిటలైజేషన్ దిశగా జిల్లా కోర్టులు

తెలంగాణలో 8,500 పెండింగ్ కేసుల పరిష్కారం
చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే
న్యాయవాదులు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి
హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ వినోద్‌కుమార్
టెక్నాలజీతో సత్వర సేవలకు అవకాశం
హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి
నల్లగొండ జిల్లా కోర్టు ఆవరణలో నూతన టెక్నాలజీతో నిర్మించిన ఐదు కోర్టు భవనాల ప్రారంభం

నల్లగొండలో కోర్టు భవనాల సముదాయం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే. చిత్రంలో హైకోర్టు న్యాయమూర్తులు వినోద్‌కుమార్, లక్ష్మణ్, విజయసేన్‌రెడ్డి, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నాగరాజు తదితరులు

రామగిరి, ఏప్రిల్ 27 : రాష్ట్రంలోని అన్ని జిల్లా కోర్టులను డిజిటలైజేషన్ చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్టు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తెలిపారు. వంద శాతం కేసుల పరిష్కారం దిశగా న్యాయ వ్యవస్థ సమర్థంగా పనిచేస్తున్నదని అన్నారు. ఆ దిశగా కోర్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ టెక్నాలజీని అందిస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణలో 8,500 పెండింగ్ కేసులు పరిష్కారమైనట్టు వెల్లడించారు. జిల్లాల్లోనూ వంద శాతం కేసులు పరిష్కారం అవుతున్నట్టు చెప్పారు. నల్లగొండ జిల్లా కోర్టు ఆవరణలో ఆధునిక టెక్నాలజీతో నిర్మించిన ఐదు కోర్టుల భవన సముదాయాన్ని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టీ వినోద్‌కుమార్, జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ బీ విజయసేన్‌రెడ్డి, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజుతో కలిసి శనివారం సీజే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హైకోర్టు సీజే జస్టిస్ అరాధే మాట్లాడుతూ.. నల్లగొండలో నూతనంగా నిర్మించిన ఐదు కోర్టుల ఆధునిక భవనంలో డిజిటలైజేషన్‌తోపాటు అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. ముఖ్యంగా లైబ్రరీ, రిక్రియేషన్ వంటి సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. జిల్లా కోర్టులో అత్యధిక కేసులు పరిష్కారం అవుతున్నాయని, ఆ దిశగా బార్ అండ్ బెంచ్ సహకారం ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా న్యాయాధికారులు, న్యాయవాదులు ఎప్పటికప్పుడు సామర్థ్యాలు పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆ దిశగా సుప్రీం కోర్టు సైతం న్యాయమూర్తులు, న్యాయవాదుల సామర్థ్యాల పెంపుదల అవసరమని ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. చట్టాలపై అవగాహన పెంచుకోవడంతోనే వాటిని సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం కలుగుతుందని చెప్పారు. ఇకపై నల్లగొండ జిల్లా కోర్టులో కేసులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే అవకాశం ఉన్నదని తెలిపారు.

రాష్ట్రంలో రెండో డిజిటల్ కోర్టు బిల్డింగ్ నల్లగొండ

ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా సకల మౌలిక సదుపాయాలతో నల్లగొండలో నిర్మించిన ఐదు కోర్టుల భవన సముదాయం తెలంగాణలో రెండోదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ వినోద్‌కుమార్ తెలిపారు. డిజిటల్ టెక్నాలజీతో ఉత్తమమైన మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఇలాంటి వనరులు కల్పించడంతోనే న్యాయవ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం అందించి వంద శాతం కేసుల పరిష్కారం దిశగా న్యాయ వ్యవస్థ పనిచేస్తున్నదని చెప్పారు. నైపుణ్యాల పెంపునకు కోర్టు ఆవరణలో అందుబాటులోకి తెచ్చిన లైబ్రరీలను న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదులు నిత్యం కొత్త విషయాలు తెలుసుకోవడానికి చట్టాల్లో వచ్చే మార్పులను గమనించి వాటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. న్యాయవాదులు చురుకుగా ఉంటే పేదలకు సత్వర న్యాయం అందడంతోపాటు ప్రజల్లో న్యాయవ్యవస్థపై మరింత నమ్మకం కలుగుతుందని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక టెక్నాలజీతో అందుబాటులోకి వచ్చిన నల్లగొండ కోర్టు సముదాయంతో పేద, అణగారిన వర్గాల వారికి సత్వర న్యాయం అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. జూనియర్ న్యాయవాదులు సీనియర్ల సలహాలు తీసుకోవాలని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ.. నల్లగొండ కోర్టులో నూతన భవనాల నిర్మాణానికి 2008-09లో ప్రతిపాదనలు రూపొందించగా, 2011లో నిర్మాణాలకు శంకుస్థాపన చేశామని, ఇప్పుడు ప్రారంభోత్సవం జరగడంతో తన కల నెరవేరిందని అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిగిరి వెంకట్‌రెడ్డి, వివిధ కోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

లేడీ జర్నలిస్ట్‌కు సీఎం సాక్షిగా అవమానం

- పాత్రికేయురాలు బర్ఖాదత్ పట్ల అనుచిత ప్రవర్తన
- గాంధీభవన్‌లో ఆమె నడుం పట్టుకొని తోసివేత
- సీఎం సెక్యూరిటీ నిర్వాకంపై జర్నలిస్ట్ మండిపాటు
- ముఖ్యమంత్రి కండ్లెదుటనే ఇంత దారుణమా?
- అధికారం వస్తే కొద్ది నెలల్లోనే ఇంత మార్పా?
- సీఎం రేవంత్‌రెడ్డిపై లేడీ టీవీ జర్నలిస్ట్ ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ) : దాదాపు 30 ఏండ్లకు పైగా పాత్రికేయ వృత్తిలో ఉన్న ప్రముఖ టీవీ జర్నలిస్ట్, యుద్ధక్షేత్రాలకు కూడా వెళ్లి వార్తలను సేకరించిన ధీశాలి, జాతీయ మీడియా ప్రతినిధి, పద్మశ్రీ అవార్డు గ్రహీత బర్ఖాదత్‌కు సాక్షాత్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఎదుటే అవమానం జరిగింది. గాంధీభవన్‌లో శనివారం ఉదయం ఎదురైన ఈ అనుభవంపై ఆమె స్వయంగా తన 'ఎక్స్' ఖాతాలో ఆవేదన వ్యక్తం చేశారు. తాను సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగా ఆయన సెక్యూరిటీ సిబ్బంది తన పట్ల అనుచితంగా ప్రవర్తించారని, నడుం పట్టుకొని అసభ్యకరంగా తోసివేశారని మండిపడ్డారు. బహిరంగంగా జరిగే కార్యక్రమాల్లో ప్రముఖ వ్యక్తులతో మాట్లాడే హక్కు పాత్రికేయులకు ఉంటుందని పేర్కొన్నారు. తమ కెమెరా ఇతర పరికరాలు కిందపడిపోయాయని, ఇదంతా సీఎం రేవంత్‌రెడ్డి చూస్తుండగానే జరిగిందని వెల్లడించారు. 'కొన్ని నెలల క్రితం వచ్చిన అధికారం తెచ్చిన మార్పా' అంటూ ఎక్స్ ఖాతాలో ప్రశ్నిస్తూ పోస్ట్ పెట్టగా పలువురు ఆమెకు మద్దతుగా నిలిచారు. ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన అని, ఒక మహిళా జర్నలిస్టును ఈ విధంగా అవమానించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికల తరువాత ఉపాధి కల్పిస్తాం

- నేతన్నలకు అండగా ఉంటాం: మంత్రి పొన్నం, దీపాదాస్ మున్షీ
- సిరిసిల్ల నేతన్నకు దక్కని భరోసా

తంగళ్లపల్లిలో మాట్లాడుతున్న దీపాదాస్ మున్షీ

కరీంనగర్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/సిరిసిల్ల రూరల్: 'మళ్లీ ఉరికొయ్యకు నేతన్న' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైన నేపథ్యంలో సిరిసిల్లకు కాంగ్రెస్ నేతలు తరలివచ్చారు. కానీ, ఆత్మహత్యలకు పాల్పడిన వారి కుటుంబాలను ఆదుకునే విషయంలోగానీ, నేతన్నలు కష్టాలు తీర్చే విషయంలో కానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం నిరాశ పరిచింది. నేత కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని, ఎన్నికల తరువాత నేత కార్మికులకు ప్రత్యేక పాలసీలను రూపొందించి అమలుచేస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారు. అంతకు మించి మరే సహాయమూ ప్రకటించలేదు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్‌చౌదరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు శనివారం సిరిసిల్లకు వచ్చి ఆత్మహత్యలు చేసుకున్న కార్మికుల కుటుంబాలను పరామర్శించారు. తంగళ్లపల్లిలోని అంకారపు మల్లేశం, సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్‌కు చెందిన అడిశెర్ల సాయి కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితులు, ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. నేతలు ఆత్మహత్యలు చేసుకోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. వస్త్ర ఉత్పత్తి పెంచి అందరికీ ఉపాధి కల్పిస్తామని, సిరిసిల్లలో తయారైన వస్త్రాలకు మార్కెటింగ్ చేయడానికి అవసరమైతే హైదరాబాద్‌లో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. నేతన్నలకు గతం కంటే అదనంగా ఆర్డర్లు ఇచ్చేలా తమ పాలసీ ఉంటుందని, ఎన్నికల కోడ్ కారణంగా అది ఆగిందని పేర్కొన్నారు. చేనేత మీద కేంద్ర ప్రభుత్వం 12% జీఎస్టీ విధిస్తే పార్లమెంటు సభ్యుడిగా బండి సంజయ్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ.. సిరిసిల్లలో నేతకార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమని, వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని, దీంతో నాలుగు నెలలుగా పవర్‌లూం బంద్ అయిందని చెప్పారు. కార్మికుల ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదని, తాము కూడా రాజకీయాలు చేయడానికి రాలేదని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ నేత కార్మికులకు ప్రత్యేక పాలసీలను రూపొందిస్తుందని, ఎన్నికల తర్వాత వీటిని అమలు చేసి, కార్మికులకు ఆదుకుంటామని చెప్పారు.

కోడ్‌కు ముందే సంక్షోభం

నిజానికి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి గురైంది. సమస్య పరిష్కారం కోసం ఎన్నికల కోడ్ రాకముందే సిరిసిల్ల నేతన్నలు కదంతొక్కారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే తమకు ఆర్డర్లు ఇచ్చి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేయడంతోపాటు సమ్మెకు కూడా పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ రాకముందే ఒకరిద్దరు ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సమస్య తీవ్రతను వివరిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. అప్పుడే సమస్య తీవ్రతను గుర్తించి, ఆర్డర్లు ఇచ్చి న్యాయం చేసి ఉంటే, మరికొంత మంది ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తలెత్తేది కాదు. ఆర్డర్లు ఇచ్చి ఉపాధి కల్పించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంభించడంపై నేతన్నలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పాతబకాయిలను వెంటనే చెల్లించడంతోపాటు కొత్త ఆర్డర్లు ఇచ్చి సాంచాలు నడిచేలా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా రూ.350 కోట్ల వరకు వర్క్ ఆర్డర్లు ఇస్తే, కాంగ్రెస్ రూ.50 కోట్ల ఆర్డర్లు మాత్రమే ఇచ్చిందని, దీంతో పనులేక కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

కొండ ప్రాంతాల్లోని చిన్నారుల్లో ఎదుగుదల లోపం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: భారత్‌లోని కొండ ప్రాంతాల్లో జీవిస్తున్న చిన్నారుల్లో ఎదుగుదల లోపం ఉంటున్నట్టు ఒక అధ్యయనంలో వెల్లడైంది. నివసిస్తున్న ప్రాంతం ఎత్తు ఎంత ఎక్కువైతే వీరిలో ఈ ముప్పు అంతే ఎక్కువ ఉంటున్నట్టు తేలింది. ఐదేండ్ల లోపు వయసున్న 1.65 లక్షల మంది బాలల డాటాపై పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇందులో 2015 - 16 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డాటా కూడా ఉంది. ఈ వివరాలు బ్రిటిష్ మెడికల్ జర్నల్ న్యూట్రిషన్, ప్రివెన్షన్ అండ్ హెల్త్‌లో ప్రచురితమయ్యాయి. కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ఐదేండ్ల లోపు పిల్లల్లో ఎదుగుల లోపం 36 శాతం అధికంగా ఉన్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఏడాదిన్నర లోపు వయసున్న వారిలో ఈ ముప్పు 27 శాతం, ఏడాదిన్నర నుంచి ఐదేండ్ల వయసున్న పిల్లల్లో 41 శాతం ఉన్నట్టు తేల్చారు. సముద్ర మట్టానికి వెయ్యి అడుగుల ఎత్తు లోపల నివసిస్తున్న వారితో పోలిస్తే 2 వేల అడుగులు, అంతకంటే ఎక్కువ ఎత్తులో నివసిస్తున్న వారిలో 40 శాతం ముప్పు ఎక్కువ ఉంటున్నట్టు గుర్తించారు. ఎత్తైన ప్రాంతాల్లో నివసించడం వల్ల ఆకలి తక్కువగా ఉండటం, ఆక్సిజన్, పోషకాల శోషణ తక్కువగా ఉండటం, సరైన ఆహారం లభించకపోవడం వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఉంటుందని పరిశోధకులు చెప్తున్నారు.

వేసవిలో 40 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ) : వేసవి నేపథ్యంలో ప్రయాణికుల కోసం 40 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసినట్టు రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 30 నుంచి జూలై 2 వరకు షెడ్యూల్ వారీగా బిలాస్‌పూర్-యశ్వంత్‌పూర్, తిరుపతి-శ్రీకాకుళం రోడ్, కొచ్చువెలి-భరణి రైల్వే స్టేషన్ల మధ్య ప్రత్యేక రైళ్లు నడుస్తాయని వెల్లడించారు.

మాజీ ఏఈకి ఏడాది జైలు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): ఖమ్మం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఓ రోడ్డు కాంట్రాక్టర్ నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆర్‌అండ్‌బీ అసిస్టెంట్ ఇంజినీర్ సోమ రాఘవేందర్‌కు ఏసీబీ కోర్టు ఏడాదిపాటు జైలుశిక్ష విధించడాన్ని హైకోర్టు సమర్థించింది. ఏసీబీ కోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆయన చేసుకున్న అప్పీల్‌ను కొట్టివేసింది.

88 ఏండ్ల నాటి భూవివాదానికి తెర

- నవాబ్ ఫక్రుల్ ముల్క్ ఆస్తుల పంపిణీపై 101 పేజీల చారిత్రక తీర్పు ఇచ్చిన హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించక పూర్వం నుంచి పెండింగ్‌లో ఉన్న ఓ భూవివాదానికి 73 ఏండ్ల తర్వాత హైకోర్టు తెరదించింది. ఏడో నిజాం హయాంలో జాగీర్ భూమి రక్షణ కమిటీ ఏర్పాటు, ఆస్తుల పంపిణీపై 1936 నుంచి కొనసాగుతున్న ఈ కేసుకు సుదీర్ఘ వాద, ప్రతివాదనల అనంతరం ఇటీవల ముగింపు పలికింది. నవాబ్ ఫక్రుల్ ముల్క్ వారసుల మధ్య ఏర్పడిన సివిల్ సూట్ (సీఎస్ 9/1/1951)ను పరిష్కరిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్ ధర్మాసనం ఈ నెల 23న 101 పేజీల చారిత్రక తీర్పును వెలువరించింది. తొలినాళ్లల్లో కేవలం ఇద్దరు కక్షిదారులు, 26 మంది ప్రతివాదులకు పరిమితమైన ఈ కేసులో కాలక్రమేణా రెండు తరాలవారు మరణించడంతో కక్షిదారుల వారసులు పెద్ద సంఖ్యలో పెరిగారు. ప్రతివాదులు ఏకంగా 94 మందికి చేరారు.

వివరాల్లోకి వెళ్తే.. నవాబ్ ఫక్రుల్ ముల్క్ 1936లో మృతి చెందడంతో ఆయన జాగీర్ భూముల రక్షణ కోసం ఏడో నిజాం ఓ కమిటీని వేశారు. నిజాం సంస్థానం భారత్‌లో విలీనమయ్యాక కూడా ఆ కమిటీ కొనసాగించింది. ఎర్రమంజిల్ ప్యాలెస్, అక్కడి 21 ఎకరాలు (నాటి విలువ రూ.10.20 లక్షలు), ఎర్రమంజిల్ వద్ద ఉన్న 75.27 ఎకరాలు (రూ.7.50 లక్షలు), ఎర్రగడ్డలోని ఎర్రం నుమా బంగ్లా (రూ.3.72 లక్షలు), బొల్లారంలోని బంగ్లా, మరో 14 ఎకరాలు (రూ.1.09 లక్షలు), యూసఫ్‌గూడ, మూసాపేటలోని భూములు, మరో 3 ఆస్తులు కలిపి మొత్తం తొమ్మిది ఆస్తులను ఐదు భాగాలుగా విభజించి నవాబ్ ఫూజీ జంగ్ బహదూర్, నవాబ్ ఫకర్ జంగ్ బహదూర్, నవాబ్ రాయ్‌శ్యార్ జంగ్ బహదూర్, నవాబ్ రాయిస్ జంగ్ బహదూర్, నవాబ్ షానవాజ్ జంగ్ బహదూర్‌కు పంపిణీ చేయాలని గతంలో డిక్రీ వచ్చింది. ఇది 1951లో హైకోర్టుకు చేరాక వాద, ప్రతివాదుల్లో పలువురు మరణించడంతో వారి వారసులు 73 ఏండ్ల నుంచి న్యాయపోరాటం చేస్తూ వచ్చారు. దీంతో హైకోర్టు రెండేండ్ల క్రితం రిటైర్డు జిల్లా జడ్జి మహమ్మద్ నిజాముద్దీన్‌ను రిసీవర్ కమ్ కమిషనర్‌గా నియమించింది. ఆయన నివేదికపై అభ్యంతరాలను స్వీకరించి, విచారణ తర్వాత వాటిని తిరస్కరించింది. ఈ కేసులో పేర్కొన్న భూములన్నింటినీ ప్రభుత్వం వివిధ అవసరాల కోసం వినియోగంలోకి తెచ్చిందని గుర్తు చేసింది. అమీర్‌పేటలోని శ్మశాన భూమి మాత్రమే యథాతథంగా ఉన్నదని రిసీవర్ తన నివేదికలో పేర్కొన్నారు. దాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ఆస్తిగా పరిగణించినందున ఆ ఆస్తిని పంచుకునే హక్కు పిటిషనర్లకు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఓ కమిటీని ఏర్పాటు చేసి ఆ శ్మశాన భూమి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ముల్క్ వారసులకు సూచించింది. ఇతర భూముల విక్రయానికి సంబంధించిన రూ.1,18,81,249 నగదును ముల్క్ వారసులు వడ్డీతో సహా పొందవచ్చని తీర్పు ఇచ్చింది. ప్రస్తుతం హైకోర్టు వద్ద ఉన్న ఆ మొత్తాన్ని జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

ఏసీబీకి చిక్కిన ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్

గిఫ్ట్ డీడ్ కోసం 10 వేలు లంచం

కరీంనగర్ జిల్లా గంగాధరలో ఏసీబీకి పట్టుబడిన ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ సురేశ్‌బాబు

గంగాధర, ఏప్రిల్ 27 : భూమి రిజిస్ట్రేషన్ చేయడానికి రూ.10 వేలు లంచం తీసుకుంటూ శనివారం కరీంనగర్ జిల్లా గంగాధర ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకంపేటకు చెందిన కొక్కుల అజయ్‌కుమార్ కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి శివారులో 486.42 చదరపు గజాల భూమిని తన తండ్రి కొక్కుల రాజేశం నుంచి గిఫ్ట్ డీడ్ చేయించుకోవడానికి రెండు రోజుల క్రితం గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చారు. గంగాధరకు చెందిన తన మిత్రుడు ఆకుల అంజయ్య ద్వారా ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ శివారం సురేశ్‌బాబును సంప్రదించారు. గిఫ్ట్ డీడ్ చేయడానికి ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ రూ.10 వేల లంచం డిమాండ్ చేయగా ఆకుల అంజయ్య ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం రిజిస్ట్రేషన్ అనంతరం సురేశ్ బాబు సూచనల మేరకు రూ.10 వేలను కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కొత్తకొండ శ్రీధర్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ సురేశ్‌బాబు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి శ్రీధర్‌పై కేసు నమోదు చేసి, వారిని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్టు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.

తన్నుకున్న ఇసుక స్మగ్లర్లు: ఒకరికి గాయాలు

శక్కర్‌నగర్, ఏప్రిల్ 27: నిజామాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ తరలింపు వ్యవహారం ఘర్షణకు దారి తీసింది. స్మగ్లర్ల పరస్పర దాడిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బోధన్ పట్టణ శివారులో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నది. మంజీర నది నుంచి అర్ధరాత్రి సమయంలో జోరుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. బోధన్‌కు చెందిన యూసుఫ్ టిప్పర్‌లో శుక్రవారం రాత్రి ఇసుక తీసుకొస్తున్నాడు. బీటీనగర్‌కు చెందిన మరో ఇసుక స్మగ్లర్ అర్బాజ్‌ఖాన్ అలియాస్ లడ్డు నాగన్‌పల్లి దాబా వద్ద టిప్పర్‌ను అడ్డుకున్నాడు. అర్బాజ్‌ఖాన్.. యూసుఫ్‌పై దాడిచేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. స్వల్పంగా గాయపడిన యూసుఫ్ తన మిత్రుడు ఇర్ఫాన్, మరికొంత మందితో కలిసి బీటీనగర్‌లోని అర్బాజ్‌ఖాన్ ఇంటికి వెళ్లి దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన అర్బాజ్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండరు నోటీసు నం. DRM/Works/BZA/12/2024, తేది: 26.04.2024 PUB/0387

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు ప్రతిదానికి ఎదురుగా తెలిపిన తేదీన 15.00 గంటల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1, టెండరు నం. E-15-East-BZA-2024, పని వివరాలు - పని పేరు: SW-I: రాయనపాడు వద్ద వ్యాగన్ వర్క్‌షాప్ కాలనీలో క్వార్టర్లకు ప్రత్యేక మరమ్మతు పనులు. SW-II: WWS/RYPSలో బాడీ షాప్, వీల్ షాప్‌లోని స్టీల్ స్ట్రక్చర్స్ మరియు ఇతర స్టీల్ స్ట్రక్చర్స్ యొక్క పెయింటింగ్, పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 2,62,95,354/- బయానా: రూ. 2,81,500/-, ముగింపు తేది: 08.05.2024

క్ర.సం.2, టెండరు నం. E-05-Central-2024, పని వివరాలు - పని పేరు: SW-I: తెనాలి - SSE/W/TEL సెక్షన్‌లో స్టాఫ్ క్వార్టర్స్ యొక్క ఈస్ట్ కాలనీ స్టాఫ్ క్వార్టర్స్, నీటి సరఫరా మరియు డ్రైనేజీ సదుపాయలకు మరమ్మతులు. SW-II: SSE/Works/BPP సెక్షన్‌లో స్టాఫ్ క్వార్టర్స్ యొక్క స్టాఫ్ క్వార్టర్స్, నీటిసరఫరా మరియు డ్రైనేజీ సదుపాయాలకు మరమ్మతులు. పూర్తిచేయు కాలం: 06 (ఆరు) నెలలు, టెండరు విలువ: రూ. 1,48,99,620/- బయానా: రూ. 2,24,500/-, ముగింపు తేది: 16.05.2024

క్ర.సం.3, టెండరు నం. E-11-South-2024, పని వివరాలు - పని పేరు: విజయవాడ డివిజన్-వివిధ లొకేషన్ల వద్ద కాంట్రాక్టర్స్ సెల్ఫ్-ప్రొపెల్డ్ రైల్ కం రోడ్/మొబైల్ FBW ప్లాంట్స్ ఉపయోగిస్తూ సమయానుగుణంగా జారీచేయబడిన కరెక్షన్ స్లిప్స్ అన్నింటితో RDSO/ లక్నో ద్వారా ప్రచురించబడిన రైల్స్ యొక్క ఫ్లాష్ బట్ వెల్డింగ్ కొరకు IR మ్యాన్యువల్ (రీప్రింట్-ఏప్రిల్-2022) నిర్ధారిత ట్రాఫిక్ బ్లాక్ క్రింద 90 UTS రైల్స్ యొక్క సరఫరా మరియు ఫ్లాష్ బట్ వెల్డింగ్ చేపట్టుట (అనుబంధం -I ప్రకారం యార్డ్‌లు & లొకేషన్లు), పూర్తిచేయు కాలం: 12(పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 4,65,18,746/- బయానా: రూ. 3,82,600/-, ముగింపు తేది: 14.05.2024

క్ర.సం.4, టెండరు నం. E-13-North-BZA-2024, పని వివరాలు - పని పేరు: విజయవాడ -విశాఖపట్నం సెక్షన్: DEN/North/BZA అధికార పరిధిలోని ADEN/RJY, ADEN/SLO & ADEN/Tuni సబ్-డివిజన్‌లో అప్ & డౌన్ లైన్‌పై వివిధ లొకేషన్ల వద్ద గేజ్ ఫేస్ మరియు నాన్-గేజ్ ఫేస్ రెండింటి పై ఇన్-సర్వీస్ రైల్స్ యొక్క పెయింటింగ్. పూర్తిచేయు కాలం: 12(పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 3,23,86,775/- బయానా: రూ. 3,11,900/-, ముగింపు తేది: 15.05.2024

క్ర.సం.5, టెండరు నం. E-14-North-BZA-2024, పని వివరాలు - పని పేరు: పూళ్ళ మరియు తాడి స్టేషన్ల మధ్య గ్యాంగ్ రెస్ట్ రూమ్స్ మరియు ప్యాట్రోల్‌మెన్ షెడ్స్ ఏర్పాటు (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ఐడి: 11.06.64.23.3.55.002 ఆఫ్ 2023-24) (లొకేషన్లు: ADEN/RJY సబ్ డివిజన్-CEL, CU వద్ద & LC No. 402 వద్ద గ్యాంగ్ రెస్ట్ రూమ్స్ (3 నం.లు) మరియు కి.మీ. 551/28 & కి.మీ. 540/12 వద్ద ప్యాట్రోల్‌మెన్ షెడ్స్ (2 నం.లు), ADEN/SLO సబ్ డివిజన్ - గ్యాంగ్ రెస్ట్ రూమ్స్ (2 నం.లు) - SSE/ P.Way/SLO సెక్షన్ - 1 నం. & SSE/ P.Way/PAP సెక్షన్-1 నం. మరియు ప్యాట్రోల్‌మెన్ షెడ్స్ (5 నం.లు)- SSE/P.Way/SLO సెక్షన్-2 నం.లు & SSE/P.Way/PAP సెక్షన్ - 3 నం.లు. మరియు ADEN/TUNI సబ్ డివిజన్ - TUNI, YLM & AKP వద్